విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శుక్రవారం 10, మే - 2024 4 పేజీలు

పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాలను తనిఖీ చేయండి- నెల్లూరు సిటీ రిటర్నింగ్ అధికారి

విశాలాంధ్రబ్యూరో నెల్లూరు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో117-నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన అన్ని పోలింగ్ స్టేషన్లలో ఎన్నికల సంఘం వారి ఆదేశానుసారం మౌలిక వసతులను కల్పించుటకు గాను, ఓటర్లకు ఎటువంటి అసౌకర్యము కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గురువారం నాడు ప్రత్యక్షంగా తనిఖీ చేసి నివేదికలను అందచేయాలని చేయాలని, పై విషయములో ఎటువంటి పొరపాట్లు జరగకుండా తగు చర్యలను తీసుకుని నివేదికలను అందచెయ్యవలసినదిగా సెక్టర్ అధికారులను రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్ ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వీల్ చైర్ వెళ్లేందుకు అనువైన ర్యాంప్ ఏర్పాటు, విద్యుత్ దీపాలు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు, ఫ్యాన్ల ఏర్పాటును పరిశీలించాలని సూచించారు. పోలింగ్ కేంద్రం వెలుపల క్యూ పద్ధతి పాటించేలా బారికేడ్ల నిర్మాణం, షామియాన, కూలర్ల ఏర్పాటును తనిఖీ చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్ర పరిసరాల్లో నిఘా వ్యవస్థ, పోలీసుల పర్యవేక్షణ తదితర అంశాలపై ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ఆర్ఓ అధికారులకు సూచించారు.

ఐదేళ్లు అరాచక పాలన తప్ప అభివృద్ధి ఏది?

- కనీస వసతుల కల్పనలో ఎమ్మెల్యే విఫలం
- సంపాదన పై మోజు తప్ప అభివృద్ధి పై ధ్యాస లేదు
- ప్రజల ఆస్తుల బక్షణ కోసమే ల్యాండ్ టైటిల్ యాక్ట్
- టీడీపీ కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి: నియోజకవర్గంలో ఐదేళ్లుగా అరాచకాలు, దౌర్జన్యాలు, దోపిడీలతో అరాచక పాలన చేశారే తప్ప, అభివృద్ధి చేయలేదని కావలి ఎన్డీఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రి ష్ణారెడ్డి విమర్శించారు. గురువారం ఉదయం కావలి పట్టణంలోని 16వ వార్డు వినాయక నగర్, బాలకృష్ణారెడ్డి నగర్ లో టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసిఆయన ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. హారతులు పట్టి మహిళలు ఆహ్వానం పలికారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఆయన ఓట్లను అభ్యర్థించారు. అనంతరం కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ 16వ వార్డులో పరిస్థితులు చూస్తుంటే చాలా ఘోరంగా ఉన్నాయన్నారు. కావలి పట్టణంలో ఉన్నప్పటికీ ఒక పల్లెటూరు కంటే ఘోరంగా వసతులు ఉన్నాయని మండిపడ్డారు. కనీస వసతులు కూడా ఎమ్మెల్యే కల్పించలేక పోయారన్నారు. ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డికి సంపాదనపై మోజు తప్ప, అభివృద్ధి పై ధ్యాస లేదన్నారు. కమిషన్లకు కక్కుర్తి పడి ఎమ్మెల్యే అభివృద్ధిని అడ్డుకున్నారని విమర్శించారు. దోచుకోవడం, దాచుకోవడం తప్ప, అభివృద్ధిపై ఎమ్మెల్యేకు దృష్టి లేదన్నారు. మరోసారి ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డికి అవకాశం కల్పిస్తే కావలిలో ఏమీ మిగల దన్నారు. ప్రజల

2

కూటమికి కొమ్ముకాస్తున్న అధికారయంత్రాంగం

నెల్లూరు వైసీపీ ఎంపిఅభ్యర్థి విజయసాయిరెడ్డి ఆరోపణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : టిడిపి, జనసేన,బిజెపి కూటమి ఎన్నికల సమయంలో అక్రమాలకుపాల్పడుతున్నాయనినెల్లూరువైఎస్సార్సీపీ పార్లమెంటుఅభ్యర్థి విజయసాయిరెడ్డి అన్నారు. రామమూర్తి నగర్ క్యాంపు కార్యాలయంలో వైసిపి నాయకులు విజయసాయిరెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,ఖలీల్ అహ్మద్ నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి తదితరులు మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలకమిషన్ నిబంధనలకువ్యతిరేకంగా ఎన్డిఏ కూటమీ పార్టీలు వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. ప్రధానంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియలో కొందరు పోలింగ్ బూత్ లోకి ప్రవేశించి నిబంధనల ఉల్లంఘించారని చెప్పారు.టిడిపి సిటి అభ్యర్థి పొంగురు నారాయణ అనుచరుడు పట్టాభిరామిరెడ్డి లాంటి వ్యక్తులు పోలింగ్ జరిగేచోటకువెళ్లారని చెప్పారు.పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలో కొందరు బిఎల్ఓలో నిబంధనలను ఉల్లంఘించారని తెలి పారు.. అలాగే కొందరు అధికారులు కూటమికి కొమ్ము కాస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే నెల్లూరు రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మట్కుఆధారాలతో ఫిర్యాదు చేశామని చెప్పారు..ఏడు మంది మీద ఫిర్యాదు చేస్తే.. ఒకరి మీదే చర్య తీసుకున్నారని ఆయన వెల్లడించారు..పక్కా ఆధారాలతో సహా ఫర్యాదు చేస్తే, మిగిలిన ఆరు మందిపై చర్యలు తీసుకోలేదన్నారు..అధికారుల మీద చర్యలు తీసుకుంటే కుటమిలోని బిజెపికి కోపం వస్తుందని భావించి ఒకవైపు కొమ్ము కాస్తున్నారని మండిపడ్డారు. నిబంధనల ప్రకారం అధికారులు వ్యవహరించాలని కోరుతున్నామని చెప్పారు..రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత అధికారులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇప్పుడు ఈఎన్నికల్లో వాళ్ళు అక్రమాలకు పాల్పడితే రికార్డుల్లో ఉంటాయని చెప్పారు..ఇప్పటికే కొమ్ముకాస్తున్న అధికారులపైఅక్రమాలకు సంబంధించి ఆధారాలను సేకరిస్తున్నమని ఆయన అన్నారు.ఆదారాలతో సహా మేము ఫిర్యాదు చేస్తే అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు..టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి..రూప్ కుమార్ యాదవ్ లు రౌడీలు వీరికి కొందరు పోలీసులు కొమ్ము కాస్తున్నారని చెప్పారు.వీళ్ళు రౌడీ కార్యక్రమాలు.. చేస్తున్నా. వారికి పోలీసులు రక్షణ కల్పిస్తున్నారని పేర్కొన్నారు.. దీనికి ఎవరు కారకులో పోలీసులకే తెలుసన్నారు.అవసరం అయితే కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదు చేస్తామనిచెప్పారు. టిడిపిబిజెపిజన సేన కూటమి పార్టీల వల్లే కొందరు అధికారులను బదిలీ చేస్తున్నారని చెప్పారు.. తనిఖీలు సమర్థంగా జరిగేలా చూసిన అనంత రేంజి డిఐజి అమ్మిరెడ్డిని బదిలీ చేసిందనన్నారు. డిజిపిని కూడా ట్రాన్స్ఫర్ చేసారు. దీని వెనక ఎవరున్నారు. వ్యవస్థలను మ్యానేజ్ చేయడంలో సిద్ధహస్తుడు చంద్రబాబు అనిప్రత్యేకంగా చెప్పన వసరంలేదన్నారు. కమలంపార్టీ అధ్యక్షురాలు పురం ధేశ్వరి కూడా తన వంతు సాయం అందిం చారని తెలిపారు.వైసీపీ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈఎన్ని కల్లో చంద్రబాబు డబ్బున్నవాళ్ళకే

2

వేమిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ

ప్రధాని నరేంద్రమోడీ జిల్లా ప్రజలకు లేఖ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు పార్లమెంట్ ఎన్డీఏ ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేక లేఖను పంపారు. గతంలో రాజ్యసభ సభ్యుడిగా వేమిరెడ్డి అందించిన సేవలు, జిల్లా అభివృద్ధిలో ఆయన భాగస్వామ్యాన్ని వివరిస్తూ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ప్రస్తుతం ఎన్డీఏ ఎంపీగా పోటీ చేస్తున్న వేమిరెడ్డిని ప్రశంసిస్తూ జిల్లా ప్రజలకు ప్రధానమంత్రి ఓ లేఖ రాశారు 'దశాబ్దాలుగా నెల్లూరు ప్రజలకు మీరు అంకితభావంతో చేసిన సేవ ప్రశంసనీయం. ఈ ప్రాంతంలో పెట్టుబడులు తీసుకురావడానికి మౌలిక సదుపాయాల అభివృద్ధికి మీరుచేసినకృషిని అభినందిస్తున్నాను. కనెక్టివిటీ, ఇన్ఫ్రాస్ట్రక్చర్, హెల్త్కేర్, హస్తకళల నుండి సమస్యలపై పార్లమెంటులో జరిగిన చర్చలలో మీరు పాల్గొనడం సమస్యల పరిష్కారంలో సహాయపడింది. సమ్మిళిత అభివృద్ధి,ప్రజల సంక్షేమం కోసం మీరు నిరంతరం కృషి చేస్తారని నేను విశ్వసిస్తున్నాను' అంటూ అందులో పేర్కొన్నారు.ఎన్డీఏలోని వివిధపార్టీలు మన ప్రజాస్వామ్యంలో ఆకాంక్షల వైవిధ్యానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ఎన్డీయేలోని ప్రతి సభ్యుడి విజయంనాకు ముఖ్యం. ప్రజల ఆశీర్వాదంతో మీరు పార్లమెంటుకు చేరుకుంటారన్న నమ్మకం ఉంది' అంటూ వేమిరెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ ప్రధాని నరేంద్ర మోడీలేఖ రాశారు.

ఎమ్మెల్యే అంటే దోచుకోవడం దాచుకోవడమేనా? :వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు : కమీషన్లు తప్ప అభివృద్ధి గురించి పట్టించుకోని ప్రసన్నకు ఈసారి ఓటమితప్పదన్నారు కోవూరు ఎన్డీఏఎమ్మెల్యే అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గురువారం విడవలూరు మండలం ముదివర్తి గ్రామంలో ఎన్నికలప్రచారంలో పాల్గొన్న ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ అయిదేళ్లకోసారి మాత్రమే ఎన్నికలప్పుడు మాత్రమే గ్రామాలకొచ్చే ఆరుసార్లు గెలిచిన ఎమ్మెల్యేకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. మండలానికో షాడోను పెట్టుకొని వసూళ్లకు పాల్పడే ప్రసన్న అవినీతి కారణంగానే గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. మీరు కొల్లగొట్టిన కొట్లడిగారా తాగడానికి గుక్కెడు నీళు అడిగారు.చనిపోతే పూడ్చిపెట్టుకోవడానిక శ్మశానవ ండిగారు అటువంటి కనీససదుపాయాలు కల్పించలేని ఎమ్మెల్యే పదవి ఎందుకని ప్రసన్ననిరక్ష్యధోరణిపై ఆగ్రహావేశాలు వ్యక్తంచేశారు. మాకేంటి మనకెంత అన్న ప్రసన్న అవినీతి కారణంగానే గ్రామాభివృద్ధి కుంటుపడిందన్నారు. ముదివర్తి గ్రామానికి వరద ముప్పు నుంచి రక్షణకై పెన్నానదికి రివీట్మెంట్ ద్వారాకరకట్టలుబలో పేతం చేస్తానన్నారు.ఇళ్లపై ప్రమాదకరంగా వున్న11 కెవి విధ్యుత్ లైన్ మారుస్తానని హామీ యిచ్చారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకొచ్చాక ముదివర్తి ముదివర్తి పాళెం మధ్య పెన్నా నదిపై కాజ్ వే నిర్మిస్తానన్నారు. గ్రామాలలో మౌలిక సదుపాయాలకు సంబంధించి వున్న పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తానన్నారు. హరిజనవాడ నుంచి అరుంధతివాడ మధ్య సిసి రోడ్డు వేయి స్తామన్నారు. స్థానిక సంస్థలకు వచ్చే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ గ్రాట్లు అవినీతికి తావులేకుండా వినియోగిస్తే గ్రామాభివృద్ధిపెద్దసమస్యకాదన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో కొస్తే మాత్రమేసంక్షేమం అభివృద్ధిసాధ్య పడుతోందన్నారు. మన భావితరాల భవిషత్తు కోసం సమర్థులైన చంద్రబాబును ముఖ్యమంత్రి చేసు కోవాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చొరవతో ఇఫ్కో కిసాన్ సెజ్ లో పరిశ్రమలు స్థాపించి మరో శ్రీసిటీ లా మార్చి కోవూరు నియోజకవర్గ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. పేదల జీవితాల్లో వెలుగునింపేందుకు మన నాయకులు

2

ఎన్నికల విధులకు 255 బస్సులు : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా మే 13న పోలింగ్ విధులు కేటాయించబడిన పోలింగ్ అధికారులు, సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లేందుకు 255 ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వివిధ బస్టాండ్ల నుండి సంబంధిత అసెంబ్లీ నియోజక వర్గాలకు ఎన్నికల విధులు నిర్వహించేందుకు వెళ్లనున్న పోలింగ్ అధికారులు, సిబ్బంది ఇబ్బందులు లేకుండా సులభంగా పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా అన్ని మార్గాల్లో రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 12వ తేదీ ఉదయం 6 గంటలకు సంబంధిత బస్టాండ్ల నుండి బస్సులు బయలుదేరతాయని, అదే విధంగా 13వ తేదీ రాత్రి 10.30, 11.30, 12.30 గంటలకు తిరుగు ప్రయాణమవుతాయని చెప్పారు.

బస్సులు బయలుదేరు వివరాలు :

నెల్లూరు మెయిన్ బస్టాండు నుండి కందుకూరుకు 19 బస్సులు, కావలికి 23 బస్సులు, ఆత్మకూరుకు 18 బస్సులు, ఉదయగిరికి 27 బస్సులు, సర్వేపల్లికి16 బస్సులు బయలు దేరుతాయి. కావలి మెయిన్ బస్టేషన్ నుంచి కందుకూరుకు 4 బస్సులు, ఆత్మకూరుకు 8 బస్సులు, కోవూరుకు 5 బస్సులు, నెల్లూరుకు 9 బస్సులు, సర్వేపల్లికి 5 బస్సులు, ఉదయగిరికి 5 బస్సులు బయలుదేరుతాయి.కందుకూరు మెయిన్ బస్టాండు నుండి కావలికి 5 బస్సులు, ఆత్మకూరుకు 4 బస్సులు,కోవూరుకు 5 బస్సులు, నెల్లూరుకు5, సర్వేపల్లికి5, ఉదయగిరికి 5 బస్సులు బయలుదేరుతాయి. ఆత్మకూరు మెయిన్ బస్టాండు నుంచి కావలికి 6 బస్సులు, కందుకూరుకు 8 బస్సులు, కోవూరుకు 6, నెల్లూరు 12, సర్వేపల్లికి 6, ఉదయగిరికి 6 బస్సులు బయలుదేరుతాయి.ఉదయగిరి మెయిన్ బస్టాండు నుంచి కావలికి 8 బస్సులు, కందుకూరుకు 6 బస్సులు, కోవూరుకు 6, నెల్లూరుకు 11, సర్వేపల్లికి 5, ఆత్మకూరుకు 7 బస్సులు బయలుదేరుతాయి. కందుకూరు నుంచి వెంకటగిరి వెళ్లే వారికి నెల్లూరులో లింక్ బస్సులు కందుకూరు నుంచి వెంకటగిరికి పోలింగ్ విధుల నిమిత్తం వెళ్లే సిబ్బందికి నెల్లూరు మెయిన్ బస్టాండులో రెండు లింక్ (కనెక్టింగ్) బస్సులను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. కందుకూరు బస్టాండు నుంచి బయలుదేరిన బస్సులు నెల్లూరు మెయిన్ బస్టాండు వరకు ప్రయాణిస్తాయన్నారు. నెల్లూరు నుంచి వెంకటగిరి వెళ్లేందుకు రెండు లింక్ (కనెక్టింగ్) బస్సులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ విషయాన్ని కందుకూరు నుంచి వెంకటగిరి వెళ్లే పోలింగ్ అధికారులు, సిబ్బంది గమనించాలన్నారు. ఎన్నికల విధులు కేటాయించబడిన పోలింగ్ అధికారులు, సిబ్బంది అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని సకాలంలో పోలింగ్ కేంద్రాకు చేరుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.

కూటమికి కొమ్ముకాస్తున్న అధికారయంత్రాంగం

(మొదటి పేజీ తరువాయి)

టికెట్లుఇచ్చారని మండిపడ్డారు.డబ్బులతోనే గెలవచ్చని వాళ్ళు భావిస్తున్నారని,నెల్లూరు నగరంలో పోటీ చేస్తున్న నారాయణటిడిపి నేతలను పట్టించుకోకుండా తన సిబ్బందితో ఓట్లు కొంటున్నారని చెప్పారు.కొందరుబిఎల్ఓలుఅక్రమాలకు.పాల్పడుతున్నారని చెబితే.అధికారులు స్పందించడం లేదన్నారుడివిజన్ల లోని టిడిపికార్యాలయాలవద్దబిఎల్ఓలు ..ఓటర్ స్లిప్పు.లను టిడిపి నేతలకు ఇస్తున్నారనిచెప్పారు.వీరిపై ఫిర్యాదు చేస్తేపక్షపాత ధోరణితో అధికారులు వ్యవహరిస్తున్నారని చెప్పారు.ఒక ఓటుకు5 వేలు ఇస్తామని చెబుతున్నారనిఅందుకే నేను గెలుస్తానని నారాయణ ధీమా వ్యక్తం చేస్తున్నారన్నారునెల్లూరు సిటి అభ్యర్థి ఖలీల్ అహ్మద్ నుచూసి భయపడి.వారం రోజుల్లో చంద్రబాబు, బాలకృష్ణ,లోకేష్,జనసేన అధినేతపవన్లతో ప్రచారంచేయించారని తెలి పారు. ఎన్నికల కోసం12 వందల మంది రౌడీలను,నారాయణ సిబ్బంది విజయవాడహైదరాబాద్ ల నుంచి తీసుకు వచ్చారని అన్నారు. ఎన్నికల ప్రక్రియలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని చెప్పారు.ప్రజలువీరి వ్యవహారాన్నిగమనించిఈసడించుకుంటున్నారని అన్నారు.ఈ సమావేశంలో ఆనంజయకుమార్రెడ్డి,మల్లినిర్మల తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే అంటే దోచుకోవడం దాచుకోవడమేనా? :వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

చంద్రబాబు నాయుడు బాబు షూరిటీ భవిషత్తు గ్యారెంటీ అనే సంక్షేమ పథకాల ప్యాకెజ్ రూపొందించారన్నారు. అక్క చెల్లెమ్మలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యంతో పాటు ఏడాదికి మూడు సిలెండరుర్లు ఉచితంగా అందచేస్తారన్నారు. సైకిల్ గుర్తు పై ఓట్లేసి కోవూరు ఎమ్మెల్యేగా తనను ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి వలసిందిగా ప్రశాంతి రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

ఐదేళ్లు అరాచక పాలన తప్ప అభివృద్ధి ఏది?

(మొదటి పేజీ తరువాయి)

ఆస్తులను వైసీపీ నాయకులు బక్షించడం కోసం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకు రావడం జరిగిందన్నారు. మరోసారి వైసీపీ కి అధికారం ఇస్తే రాష్ట్రం అంధకారం అవుతుందన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తేనే అభివృద్ధి, సంక్షేమం ఉంటుందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకం మెగా డీఎస్సీ పెట్టడం జరుగుతుందన్నారు. వృద్ధాప్య పెన్షన్ రూ.4 వేలు, దివ్యాంగుల పెన్షన్ రూ.6 వేలు, 18 ఏళ్ళు నిండిన ప్రతి మహిళలకు, నెలకి రూ.1500 ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆర్టీసీ బస్సులో ప్రతి మహిళకు ఉచిత ప్రయాణం కల్పించడం జరుగుతుందని, యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడం, నిరుద్యోగులకు నెలకి రూ.3000 నిరుద్యోగ భృతి ఇవ్వడం జరుగుతుందన్నారు. తల్లికి వందనం కింద ఎంత మంది బిడ్డలు ఉన్నా, ఏడాదికి ఒకో బిడ్డకు రూ.15,000 ఇవ్వడం జరుగుతుందని, ప్రతి కుటుంబానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, ప్రతి రైతుకు ఏడాదికి రూ.20,000 పెట్టుబడి సాయం ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు అధికారంలోకి రావలసిన అవసరం ఉందన్నారు. ఒక్క అవకాశం కల్పిస్తే కావలి ని అభివృద్ధి చేసి చూపుతానని అన్నారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డికి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను గెలిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి సోము అనిల్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర- కొండాపురం : కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, గ్రామాలు బాగుంటేనే రాష్టం బాగుంటుందని ఉదయగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సోము. అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం మండల కేంద్రమైన కొండాపురంలోని స్థానిక బస్టాండ్ సెంటర్లు దుకాణదారులతో కరపత్రాలు పంపిణీ చేశారు అలాగే రేణమాల ఎస్. సి. కాలనీ, బి. సి. కాలనీ , గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హెూదా, విభజన హామీలు నెరవేస్తోందని తెలిపారు. ఎస్. సి., ఎస్. టి. సబ్ ప్లాన్ నిధులను వైస్సార్సీపీ పార్టీ నిర్వీర్యం చేసిందన్నారు.వై ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రావాలన్నారు. ప్రత్యేక హెూదా వస్తే పరిశ్రమలు వస్తాయని, అప్పుడే నిరుద్యోగ సమస్య తొలిగి పోతుందన్నారు. తనను గెలిపిస్తే ఉదయగిరి నియోజకవర్గం లోని ప్రజల యొక్క అన్నీ సమస్యలను తీరుస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని ఆయన గుర్తు చేశారు. విద్యా, వైద్యం, త్రాగు నీరు సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడతానన్నారు.మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తు పై వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గున్నారు.

టిడిపి అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ ను గెలిపించాలి

విశాలాంధ్ర - రాపూరు : తెలుగు దేశం పార్టీ వెంకటగిరి నియేజక వర్గ ఎం ఎల్ఏ అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ ను గెలిపించాలని రాపూరు మండలం లోని కంబాల పల్లి గ్రామపంచా యతీ టిడిపి యువ నేత ఐటిడిపి కో ఆర్డినేటర్ బక్క శంకరయ్య, సార్వత్రి క ఎన్నికల ప్రచారంలో భాగంగా వెం కటగిరి శాసనసభ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థి కురుగోండ్ల రామకృష్ణ సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కురుగొండ్ల రామకృష్ణ వీరాభిమాని అయినా బక్కా శంకర్ గత కొన్ని రోజులుగా ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేపట్టారు. రాపూరు మండలం కంబాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని 91వ బూత్ లో గురు వారం యువకులను వెంటవేసుకొని ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీని గెలిపించి అభివృద్ధికి కృషి చేయా ల్సిందిగా. ప్రతి ఇంటికి వెళ్లి టీడీపీ నాయకులు ప్రచారం చేశారు.

ఒక పురుషుడు, ఇద్దరు మహిళా ఓటర్లు

- ఒకేసారి ముగ్గురికి ప్రవేశం
- వృద్ధులు, గర్భిణీలకు ప్రాధాన్యం

విశాలాంధ్ర - కొండాపురం : మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రంలోకి ఓటర్ల ప్రవేశంపై ఎన్నికల సంఘం మార్గదర్శకాలు సూచించింది. పోలింగ్ కేంద్రం బయట ప్రత్యేక అవసరాలు గలవారు, పురుషులు , మహిళా ఓటర్ల కోసం 3 వేర్వేరు క్యూలను ఏర్పాటు చేయాలి. క్యూలను నిర్వహించే పోలీస్ కానిస్టేబుల్ ఒకేసారి ముగ్గురు ఓటర్లను పోలింగ్ స్టేషను లోపలికి అనుమతించాలి. ఒక పురుష ఓటరు ప్రవేశానికి ఇద్దరు మహిళా ఓటర్లను పోలింగ్ స్టేషన్లోకి అనుమతించవచ్చు. వృద్ధులు, శారీరకంగా బలహీనంగా ఉన్న ఓటర్లు, గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలతో వచ్చే మహిళా ఓటర్లను క్యూలో ఉన్న ఇతర ఓటర్ల కంటే ముందుగా ఓటు వేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. వారు ఇతర ఓటర్లతో పాటు క్యూలో వేసి ఉండేలా చేయకూడదు. పోలింగ్ కేంద్రం వద్ద ర్యాంపు సౌకర్యం, ఓటర్లకు తాగునీరు, నీడకొరకు షామియానా తదితర ఏర్పాట్లు చేయాలి.

Format C-1

DECLARATION ABOUT CRIMINAL CASES

As per the judgement dated 25th September, 2018 of Honourable Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of Candidate : **MULAM RAMESH, S/o Lakshmaiah,**
H.No.28-9-707, Bheemathati Surendra Veedhi,
Venkateswarapuram, Nellore, Nellore District, A.P.

Name of the Political Party : **COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

Name of the Election : **ANDHRAPRADESH STATE LEGISLATIVE ASSEMBLY -2024(GENERAL)**

Name of the Constituency : **NELLORE URBAN**

I, **MULAM RAMESH,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) Pending Criminal Cases

Sl. No.	Cr. No.	Sec. of Law	Police Station	Stage of the Case
1.	287/21	Sec.127, 342, 352, 323 r/w 34 IPC	Chinna Bazaar	Case is PT vide CC No.3553/23 in II AJMFC, Nellore.
2.	150/22	Sec.341, 269, 270, 188, 171-H r/w 149 IPC	Chinna Bazaar	Case is PT vide CC No.1365/24 in II AJMFC, Nellore.
3.	148/16	Sec.341. 143 r/w 149 IPC	Nawabpet	Case acquitted u/s 248 (1) CrPC in II AJMFC, vide CC No.2366/2016, Dt.07.12.2019.
4.	96/17	Sec.353, 341 r/w 34 IPC	Santhapet	Case is PT vide CC.No.6771/2021 in Hon'ble Special Mobile Court.
5.	341/21	Sec.341, 269, 270, r/w 34 IPC	Santhapet	Case is PT vide CC.No.1170/2022 in Hon'ble Special Mobile Court.
6.	133/17	Sec.143, 187, 341 353 r/w 149 IPC	Dargamitta	Case was acquitted u/s. 248 (1) CrPC by 5th AJMFC, Nellore on 14.05.2019 vide CC No.469/2018
7.	274/21	Sec.143, 341, 269, 270, 271, 290 r/w 149 IPC	Dargamitta	Case is PT vide CC.No.3267/2023 in 5th AJMFC, Nellore.
8.	59/16	Sec.143, 285, 341, 153-b r/w 149 IPC	Balaji Nagar	Case was acquitted u/s. 251 CrPC vide CC No.402/2016 by AJMFC, Nellore on 20.05.2018
9.	109/16	Sec 151 CrPC	TP Gudur	Preventive Arrest.

(B) Details about cases of conviction for criminal offences

Sl.	Name of the court & Date (s) of orders	Description of Offences (s) & punishment imposed	Maximum punshment imposed
	Not Applicable	Not Applicable	Not Applicable

Sd./-**MULAM RAMESH**
MLA CONTESTING CANDIDATE, NELLORE URBAN,
ANDHRAPRADESH STATE LEGISLATIVE ASSEMBLY -2024 (GENERAL)

శరత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

రిజిష్టర్డ్ కార్యాలయం : వెంకన్నపాలెం గ్రామం, టి.పి.గూడూరు మండలం, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్- 524002
కార్పొరేట్ కార్యాలయం: ఫ్లాట్ నెం.4, 3వ అంతస్తు, పల్లవి అపార్ట్‌మెంట్స్, నెం.57/11, హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ కాంపౌండ్, 1వ మెయిన్‌రోడ్డు, ఆర్.ఏ.పురం, చెన్నై - 600028, ఫోన: +91 8612331727,
ఈమెయిల్:cs@sharatindustries.com వెబ్‌సైట్: www. sharatindustries.com
సంప్రదించాల్సిన వారుం శ్రీ నారాయణస్వామి త్యాగరాజన్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్
Corporate Identity Number: L05005AP1990PLC011276

శరత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారి భౌతిక వాటాదారుల యొక్క దృష్టి కొరకు

శరత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (" ది కంపెనీ") యొక్క భౌతిక వాటాదారులను అంచనా వేయుటకు కంపెనీ డైరెక్టర్ల బోర్డు ప్రస్తుతమున్న అర్హత కలిగిన ఈక్విటీ వాటాదారులకు రైట్ ఇష్యూ కమిటీ వారు నిర్ణయించిన నిష్పత్తిలో (తరువాత తెలియజేయబడుతుంది) రికార్డు తేది నాటికి అర్హత కలిగిన ఈక్విటీ వాటాదారులకు (అనంతరం తెలియజేయబడుతుంది) కంపెనీ యొక్క వాటా పరిమాణాన్ని రూ.4900 లక్షలు("ది ఇష్యూ") పెంపొందించుటకు ఆమోదం తెలిపినారు. . కంపెనీ ప్రతిపాదిత హక్కుల యొక్క ప్రధాన ఆమోదం కొరకు బిఎస్ఇ లిమిటెడ్ వారికి ధరఖాస్తు చేసుకుంది.

ఈ సందర్భంగా ఇందుమూలముగా అందిరికీ తెలియజేయడమేమనగా సెక్యూరిటీస్ మరియు ఎక్స్‌చేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (ఇష్యూ ఆఫ్ క్యాపిటల్ & డిస్‌క్లోజర్ రిక్వయిర్‌మెంట్) రెగ్యులేషన్స్,2019 (సెబీ ఐసిడిఆర్ రెగ్యులేషన్స్) లో చదువబడే సెబీ రైట్స్ ప్రకారం సర్క్యులర్లు, హక్కుల అర్హత క్రెడిట్ మరియు ఈక్విటి వాటాల కేటాయింపులు అన్నీ డీమెటీరియలైజ్ రూపంలోనే ఉంటాయి.

తదనుగుణంగా, భౌతికంగా వాటాలు కలిగిన అర్హత వున్న ఈక్విటీ వాటాదారుల అందరూ భౌతిక షేర్లను కంపెనీ ప్రకటించిన తేది నుండి 21 లోపు డిమాట్ ఖాతాను కంపెనీ / రిజిస్ట్రార్ వారు వివరాలను క్యాప్చర్ చేయడానికి మరియు హక్కుల అర్హత క్రెడిట్ చేయడానికి డీమెటీరియలైజ్ చేసుకునే విధంగా ఉంచుకోవలెను. భౌతిక వాటాల డీమెటీరయలైజేషన్ లేని యెడల మీ యొక్క హక్కుల అర్హతను కోల్పోవుదురు.

మరిన్ని ఇతర వివరములకు, దయచేసి లెటర్ ఆఫ్ ఆఫర్ లోని పేజీ 86 లో "ఇష్యూ నిబంధనలు" అనే శీర్షికతో వున్న అధ్యాయాన్ని పరిశీలించవచ్చును.

ఎ) మా కంపెనీ వెబ్‌సైట్ : www.sharatindustries.com

బి) స్టేక్ ఎక్స్‌ఛేంజ్ వెబ్‌సైట్: www.bseindia.com

పైన తెలిపిన సూచనల మేరకు ప్రతిపాదిత హక్కుల జారీలో పాల్గొనదలచిన వారు పైన తెలిపిన సమయంలోపు భౌతికం వాటాల డీమెటీరియలైజ్ చేసుకోగలరు. మరిన్ని ఇతర వివరాలకు దయచేసి డిపాజిటరీ పార్టిసిపెంట్‌ను లేదా మరే ఇతర ప్రశ్నలకు, సహాయములకు cs@sharatindustries.com లేదా investor@cameoindia.com అను మెయిల్ ద్వారా కంపెనీ రిజిస్ట్రార్‌ను సంప్రదించవచ్చును.ఈ ప్రకటనలో ఉపయోగించిన అన్ని క్యాపిటలైజ్డ్ పదాలు, సందర్భానుసారం అవసరమైతే తప్ప వాటికి DLOF లో ఆపాదించబడిన అర్థాన్ని కలిగి వుండాలి.

ప్రదేశం : నెల్లూరు, ఆంధ్రప్రదేశ్,
తేది:09.05.2024

శరత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కొరకు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల తరపున
సం॥ ప్రసాద్ రెడ్డి సబ్బెల్ల, మేనేజింగ్ డైరెక్టర్, డిఐఎన్: 00069094

జన ప్రభంజనంలో నేదురుమల్లి రోడ్ షో

విశాలాంధ్ర- రాపూరు : రాపూరు టౌన్ సిద్దయ్య సెంటర్ నుండి వైఎస్ఆర్ సీపీ వేంకటగిరి నియేజక వర్గ ఎం ఎల్ఏ అభ్యర్థి నేదురుమల్లి రాంకు మార్ రెడ్డి రోడ్ షో లో పోట్టెత్తిన జనం.వైఎస్ఆర్ సిపి మండల ప్రము ఖులు ఎఎంసి మాజీ చెర్మన్ పాప కన్ను మధుసూదన్ రెడ్డి నెతృ త్వం లో మండల వైఎస్ఆర్ సిపి అధ్యక్షులు పాప కన్ను దయాకర్ రెడ్డి,మండల జెసి ఎస్ ఇంచార్జీ దందొలు లక్ష్మీ నారాయణ రెడ్డి,మండల వ్యవసా య సలహ మండలి చెర్మన్ నెల్లూ రు రవీంద్రారెడ్డి అద్వార్యంలో రాపూరు సిద్దలయ్య సెంటర్ నుండి కుమ్మ రివీధి, చాకలి వీధి,కాపు వీధీ ,బజార్ వీధి మీదుగా హెచ్ పి పెట్రోల్ బంక్ వరకు రోడ్ షోలో ఎన్నికల ప్రచారంలో వైఎస్ఆర్ సిపి చివరి భారీ ర్యాలీలో రెపె రెపె లాడిన పార్టీ జండాల మద్య పోటెత్తిన జనసందోహంలో వేంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ సిపి అభ్యర్థిగా నన్ను,తిరుపతి పార్లమెంట్ అభ్యర్థిగా డాక్టర్ మద్దెల గురుమూర్తిని ఫ్యాన్ గుర్తు పై ఓటు వెలసి గెలిపించాలని నేదురు మల్లి రాంకుమార్ రెడ్డి తెలియజెసారు.ఈ కార్యక్రమములో మండల ప్రముఖు లు బత్తిన పట్టాభి రామిరెడ్డి, దుగ్గి రెడ్డి నరసింహ రెడ్డి, బండి రత్నాకర్ రెడ్డి,జిల్లా మైనారిటీ కార్యదర్శి డాక్టర్ ఖాదర్ భాషా,కొప్పుల లీలామో హన్ రెడ్డి, తుమ్మలపల్లి మధుసూ దన్,రాపూరు సర్పంచ్ భూపతి జయమ్మ,లాయర్ దందొలు బాల గోపాల్,గోళ్ళ కొండయ్య,ఏటూరు బ్రదర్స్ మొరళీ రెడ్డి, విజయశేఖర్ రెడ్డి,దేగా మస్తాన్ రెడ్డి, బొమ్మిరెడ్డి రవీంద్రారెడ్డి,బత్తిన హరికృష్ణ రెడ్డి, మాదామాల పిచ్చి రెడ్డి, ఎస్టీ, ఎస్ సి బిసి, మైనారిటీ యునైటెడ్ ఫోరం జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ ఆరీఫా గౌరమ్మ,వరబాబు, డమ్మాయి రమ ణయ్య, దాసరి వేంకట రమణయ్య, నాయకులు,కార్యకర్తలతో పోటెత్తిన రోడ్ షో.

నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వర్ధంతి

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు : దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి పదవ వర్ధంతి వేడుకలు గురువారం నెల్లూరు నగరంలోని ఇందిరా భవన్ లో ఘనంగా జరిగాయని పిసిసి సభ్యులు కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తలారి బాల సుధాకర్ తెలిపారు. ఇందిరా భవన్లో దివంగత నేత నేదురుమల్లి జనార్దన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవ్ కుమార్ రెడ్డి నెల్లూరు పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె రాజు తదితరులు మాట్లాడుతూ సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో కొనసాగి పార్టీకి ఆయన చేసిన సేవలనుఈ సందర్భంగా గుర్తు చేసుకోవడంజరిగింది. నెల్లూరు జిల్లాలో రాజకీయంగా ఎంతో నిబద్ధత కలిగిన వ్యక్తిగా ముఖ్య మంత్రిగా పనిచేసిన జనార్దన్ రెడ్డి తనకు రాజకీయ గురువు అని చేవూరు దేవకుమార్ రెడ్డి తెలిపారు ఈరోజు రాజకీయంగా తను ఈ స్థితిలో ఉండాలంటే అందుకు కారణం నిద్రమైన జనార్దన్ రెడ్డి రాజకీయంగా తనకు పెట్టిన బిక్ష అని అన్నారుఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వేదురుమల్లి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా ఆయనకు నివాళి అర్పించారు.

టిడిపి కూటమికి మద్దతివ్వండి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరుతూ, కందుకూరు టీడీపీ బ్రాహ్మణ బంధువుల ఆధ్వర్యంలో మంగళవారం ప్రచారం చేశారు. పట్టణం లోని రెవిన్యూ కాలనీ తదితర ప్రాంతాల్లో రిటైర్డ్ ఉద్యోగులను, బ్రాహ్మణ బంధువులను కలిసి మద్దతు కోరారు.జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఫీజు రియింబర్సుమెంట్ కూడా సరిగా చెల్లించడం లేదని, బటన్ నొక్కిన తల్లుల అకౌంట్‌లలో పడలేదని, హాస్టల్‌లో వున్న బి. సి. విద్యార్థులకు చెల్లించవలసిన సొమ్ము కూడా చెల్లించటం లేదని, సొంత సొమ్ముతో విద్యాలయాలు నడప వలసివస్తుందని విద్యా సంస్థల అధిపతులు బాధ పడ్డారు.ఉద్యోగస్తులు కనీసం దాచుకున్న సొమ్మును కూడా పొందలేని దుస్థితి ఏర్పడిందని, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రతి నెల కరెక్ట్‌గా పెన్షన్ చేతికి వచ్చేదని, వైసీపీ ప్రభుత్వంలో రోజుల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉందన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు, ఉద్యోగులు, ప్రజలు వాస్తవ పరిస్థితులపై ఆలోచించి, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావును బలపరచాలన్నారు. కార్యక్రమంలో మంచిరాజు మురళీమోహన్, నారాయణం రాధాకృష్ణ, పెట్లూరి. సుబ్బారావు, పెట్లూరి. సత్యం, మతుకుమల్లి. సర్వేశ్వరరావు, మన్నే పల్లి. ప్రసాదు, రామచంద్రుని. మోహన్,తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురంలో వార్ వన్ సైడ్..వైసీపీ దుకాణం పూర్తిగా బంద్

టిడిపిలోకి ఏఎంసీ మాజీచైర్మన్ తల్లపనేని వెంకటేశ్వర్లు,100 కుటుంబాలు సాదర స్వాగతం పలికిన ఇంటూరి నాగేశ్వరరావు, శివరాం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణం 11వ వార్డు, 155 పోలింగ్ బూత్ పరిధిలోని ఆనందపురం గ్రామం పూర్తిగా పసుపు జెండా కిందకు చేరింది. నియోజకవర్గం టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుకు మద్దతుగా... గ్రామంలోని 100 కుటుంబాలకు పైగా వివిధ వర్గాల ప్రజలు తెలుగుదేశం పార్టీ గూటికి చేరారు. కందుకూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తల్లపనేని వెంకటేశ్వర్లు సహా అనేకమంది పసుపు కండువాలు కప్పుకోవడంతో... గ్రామంలో వైసీపీ ఉనికి లేకుండా పోయింది. దీంతో రాబోయే ఎన్నికల్లో ఈ వార్డులో తెలుగుదేశంకు బంపర్ మెజార్టీ ఖాయమని తేలిపోయింది. ముందుగా ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాంకు... గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అపూర్వ రీతిలో స్వాగతం పలికారు. తల్లపనేని వెంకటేశ్వర్లతో పాటు దామచర్ల బ్రహ్మయ్య, తల్లపనేని అయ్యపనాయుడు, నారాయణరావు, మనోజ్ కుమార్, మందలపు మల్లికార్జున, ఇంటూరి బాలకృష్ణ, వెంకటరావు, వెంకటస్వామి సహా 15 కుటుంబాల వారు ఇంటూరి నాగేశ్వరరావు, దివి శివరాం సమక్షంలో పార్టీలో చేరారు.

ఎస్సీకాలనీ నుంచి :బొక్కా వెంకటరమణ, సుబ్బారావు, సంగీతరావు, శివయ్య, సుచ్చిపాటి మాలకొండయ్య, మరో 15 కుటుంబాలు వారు టిడిపిలోకి వచ్చేశారు.

ఎస్టీకాలనీ నుంచి...చౌడుబోయిన శ్రీను, రాము, వెంగయ్య, పోట్లూరి శేషయ్య, చెంచయ్య సహా 70 కుటుంబాల వారు పెద్ద ఎత్తున టిడిపి కండువాలు కప్పుకున్నారు. అనంతరం వార్డు పరిధిలోని శామీరపాలెం గ్రామంలో ఇంటూరి నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎస్సీ కాలనీకి చెందిన కసుకుర్తి శ్రీహరి, మణికే శ్రీనివాసులు తదితరులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు తల్లపనేని రవీంద్ర, సుబ్బారావు, గోపి, నరసింహారావు, రాము, కొచ్చర్ల మాధవరావు, వెంకటరమణ, ఆలూరి చెంచయ్య, బొక్కా మాధవరావు, దామా మధు, దామచర్ల రమేష్, ముప్పరాజు కృష్ణారావు, పువ్వాడి రామ్మూర్తి, మాలకొండయ్య, బెజవాడ వెంకటేశ్వర్లు, మణికే మాల్యాద్రి, షరీఫ్, మునీర్ బాష, గ్రామాలనుంచి నాయకులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్సిపి ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు పట్టణంలోని 68 వ బూత్ తూర్పు, పడమర, అగర్తకట్ట వీదుల్లో వైస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం రాపూరు మండల వైఎస్ ఆర్ సిపి ప్రముఖులు ఎఎంసి మాజీ చెర్మన్ పాప కన్ను మధుసూదన్ రెడ్డి నెతృ త్వంలో రాపూరు మండల వైఎస్ఆ ర్ సిపి అధ్యక్షులుపాపకన్ను దయా కర్ రెడ్డి,మండల జెసి ఎస్ ఇంచార్జీ దందొలు లక్ష్మీనారాయణ రెడ్డిఅద్వా ర్యాన, వైఎస్ఆర్ సిపి నాయకులు షాదిమంజిల్ చెర్మన్ గౌస్ పీర్, వైఎ స్ఆర్ సిపి మండల యువ నాయ కుడు గుండు భాస్కర్ నాయకత్వం లో వైఎస్ఆర్ సిపి గెలుపు కోసం ఇంటింటా ప్రచారంలోవెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డిని, తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి మద్దెల గురుమూర్తి గెలుపు కొరకు మలేపా టి. చరణ్ రెడ్డి,ఎస్ కె అబ్దుల్, గిరీ, వెంకటేష్ మరియు కార్యకర్తలు ఇం టింటి ప్రచారంలో జగనన్న పథకాల ను వివరించి మళ్లీ జగన్మోహన్ రెడ్డి గెలిపించుకోవాలని, ప్రతి ఒక్కరు ఎంపీ ఓటు ఎమ్మెల్యే ఓటు ఫ్యాన్ గుర్తు మీద వేసి వెంకటగిరి నియోజ కవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రాంకుమార్ రెడ్డి ని అలాగే తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి మద్దెల గురుమూర్తిని కూడా గెలిపించాలని గడప గడప కు తిరిగి కరపత్రాలను పంపిణి చెసారు.

వైసీపీ గెలుపు కోసం కర్తం ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఏసీ నగర్, గిరిజన సంఘంలో ఇంటింటికి తిరిగి 14వ డివిజన్ కార్పొరేటర్, రాష్ట్ర కార్యదర్శి కర్తం ప్రతాప్ రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివి ప్యాట్‌లలో విజయసాయి రెడ్డికి 4వ నెంబర్, ఖలీల్ అహ్మద్‌కి 1వ నెంబర్ను కేటాయించారని , ఆ నంబర్ల వద్ద బటన్ నొక్కి ఫ్యాన్ గుర్తుకి ఓటేయాలని కోరారు. సచివాలయ వ్యవస్థ వాలంటీర్ల ద్వారా ప్రజల వద్దకే పాలన తెచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానిది అని , ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని, ఆ సంక్షేమ పథకాలు అన్ని కంటిన్యూ అవ్వాలంటేమరల జగన్మోహన్ రెడ్డి సీఎంఅయితేనే అమలుజరుగుతాయని తెలియజేశారు. దేశవ్యాప్తంగా వాలంటీర్ల వ్యవస్థను పలు రాష్ట్రాల వారు అభినందించడం జరిగిందని తెలియజేశారు. విజయసాయి రెడ్డి కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ మంచి పలుకుబడి కలిగిన వ్యక్తి కావున పారిశ్రామికవేత్తలను నెల్లూరుకు పిలిపించి,నెల్లూరు ను అభివృద్ధి పరుస్తారని తెలిపారు.విజయ్ సాయి రెడ్డి,ఖలీల్ అహ్మద్‌లకు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

నాగవారి వల్లెలో టిడిపి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - రాపూరు : తెలుగు దేశం పార్టీ విజయం కోసం మండల నా యకులు, స్థానిక నాయకులు, కార్య కర్తలు ఇంటింటా తెలుగు దేశం పార్టీ విజయం కోసం మండలం లోని నాగవారి పల్లిలో మండలటిడి పి ప్ర ముఖులు చెన్ను తిరుపాల్ రెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు దందోలు వేంక టేశ్వర రెడ్డి నేతృత్వం లో, మండల టిడిపి ఉపాధ్యక్షులు స య్యద్ ఖాజా మొహిద్దీన్ నాయక త్వంలో స్థానికనాయకలతో కార్యక ర్తలతో గడప గడప కు తిరిగి తెలు గుదేశం పార్టీ ఇచ్చె సంక్షేమ పథకా ల గురించి వివరిస్తూ ఓటు వెసె న మూనాని చూపిస్తు టిడిపి, జనసేనన, బిజెపి ఉమ్మడి కూటమిలో వెంకట గిరి నియేజకవర్గ టిడిపి అభ్యర్థిగా కురు గొండ్ల రామకృష్ణ సైకిల్ గుర్తు, తిరు పతి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి గా డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ కమలం (పువ్వు) గుర్తు పై ఓటు వేసి గెలిపించుకోవాలని కరపత్రాలను పంపిణి చేసారు.

44వ డివిజన్ లో వైసీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు నగరంలోని 44వ డివిజన్ చాకలివీధి, తిప్ప రాజు వారివీధి, కర్ణా లవీధి, దండు వారివీధి, ఆచారి వీధి, శిఖరంవారివీధి, కుంజేటి వారి వీధి,పెద్దబజారుచీరాగ్ వీధియాసిన్ వీధి, తదితర ప్రాంతాలలో నగర నియోజకవర్గ అభ్యర్థి ఎండి.ఖలీల్అహ్మద్ వై.ఎస్. ఆర్.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిన మేలును వివరిస్తూ, కరపత్రాలను పంచుతూఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వైఎస్ఆర్‌సిపిని బలపరచి మీ బిడ్డగా నన్నునెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేణుంబాక విజయ సాయిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలోకార్పొరేటర్ నీలి రాఘవరావు, ,వైఎస్ఆర్‌సిపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

కాకాణి గెలుపే లక్ష్యం..

విశాలాంధ్ర -మనుబోలు : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, సర్వేపల్లి నియోజకవర్గం వైర్సిపి అభ్యర్థి కాకాణి గోవర్ధన్ రెడ్డిని మే 13న జరిగే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించడమే లక్ష్యమని వైకాపా నాయకులు తెలిపారు. గురువారం మనుబోలులో జరిగిన ఎన్నికల ప్రచారంలో వివిధ గ్రామాల నాయకులు పాల్గొని సమావేశమయ్యారు. కార్యక్రమంలో వైసీపి నాయకులు మన్నెమాల సాయి మోహన్ రెడ్డి, ఏడెం మల్లికార్జున్ రెడ్డి, ఆవుల మనోహర్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో ఎంఆర్‌పిఎస్

విశాలాంధ్ర -రాపూరు : మాదిగలను ఓటు అడిగే నైతిహక్కు వైఎస్ఆర్సిపికి లేదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధి కార ప్రతినిధి గోవింద రంగయ్య తెలియజెసారు.రాపూరు మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా జోరేపల్లి, అక్కమాంబాపురం గ్రామాలలో ఎమ్మార్పీఎస్ సమీక్ష సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతిని ధి గోవింద రంగయ్య మాదిగ మాట్లా డుతూ మాదిగలను ఓటు అడిగే నై తిక హక్కు వైయస్ఆర్ సీపీకి లేదని వీరి ఎన్నికల ప్రచార రథంపై ఒక్క మాదిగ బిడ్డ కూడా చూడడానికి కూ డా కనబడడం లేదని, వీరి సభలలో స్టేజి మీదకు ఒక మాదిగ బిడ్డ కూడా రానివ్వరని. జనవరి 19న విజయ వాడలో స్వరాజ్య మైదానంలో డాక్ట ర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఓపె నింగ్ కి రాపూరు మండలం నుండి ఒక మాదిగ బిడ్డ కూడా పిలుపురాలేదని. రాపూరు మండలంలో మాదిగ పల్లెలోని అంబేద్కర్ విగ్రహాలుఉన్నా యని 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలోనే అంబేద్కర్ జయం తులు వర్ధంతిలు జరుగుతున్నాయ ని ఈ విషయం సమాజంలోని అ వర్గాల ప్రజలకు తెలుసని కానీమాది గలకు మాత్రం వైయస్ఆర్సీపీ పార్టీ లో స్థానం లేదని. కేవలం మాదిగల పుట్టింది వీళ్ళకు ఓట్లు వేయడానికి వీళ్లను నాయకులను చేయడానికి ఉ న్నట్లు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగ జాతికి భవిష్యత్తు కావాలంటే ఎన్డీఏ కూటమి అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని. వైఎస్ఆర్సిపి కి ఓటు వేస్తే జగన్ కు భవిష్యత్తు ఉంటుంది మాదిగలకు మాత్రం భవిష్యత్తు ఉండదని. మన కు భవిష్యత్తు కావాలంటే వైసీపీ ను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కార్యక ర్తలు నాయకులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ టాపర్స్‌గా కృష్ణ చైతన్య పీజీ కళాశాల కెమిస్ట్రీ విద్యార్థులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:నెల్లూరు కృష్ణ చైతన్య పీజీ కళాశాలలో పీజీ కెమిస్ట్రీ రెండవ సెమిస్టర్ ఫలితాలలో యూనివర్సిటీ టాపర్స్ గా నిలిచిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు డాక్టర్ ఆర్వి కృష్ణారెడ్డి, పర్వత రెడ్డి రానా ప్రమోద్ రెడ్డి అభినందించారు. విద్యార్థులు ఇంతటి అద్భుతమైన ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన అధ్యాపకుల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు డాక్టర్ ఆర్ వి కృష్ణారెడ్డి, పర్వత రెడ్డి రానా ప్రమోద్ రెడ్డిలు మాట్లాడుతూ విక్రమ సింహపురి యూనివర్సిటీ విడుదల చేసిన పీజీ ఆర్గానిక్ కెమిస్ట్రీ రెండవ సెమిస్టర్ ఫలితాలలో కృష్ణ చైతన్య పిజీ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో మొదటి స్థాయిలోనిలవడంఎంతోసంతోషకరమన్నారు.పిజీ ఆర్గానిక్ కెమిస్ట్రీ ఫలితాలలో కె.జ్ఞాన దీపిక 90 శాతం మార్కులు సాదించి యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవగా , వి. శ్రావణి 87 శాతం మార్కులతో యూనివర్సిటీ స్థాయిలో ద్వితీయ స్థానం సాధించడంగర్వకారణమన్నారు.విద్యార్థులు ఇంతటి అద్భుత ఫలితాలు సాధించడానికి గల కారణం తమ కళాశాలలో నిర్వహిస్తున్న, క్లాస్ రూమ్ సెమినార్స్, అకాడమిక్ షెడ్యూల్, గెస్ట్ లెక్చరర్స్ టీచింగ్ దోహదపడుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ జ్యోతి,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

కాకాణి గెలుపు కోసం సాయి మోహన్ రెడ్డి ప్రచారం

విశాలాంధ్ర-మనుబోలు: మే 13వ తేదీ జరిగే అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలలో వైకాపా గెలిచి మళ్లీ సీఎంగా జగన్‌ను రాష్ట్ర మంత్రిగా కాకాని గోవర్ధన్ రెడ్డి అవుతాడని పిడూరు గ్రామ వైకాపా నేత ఆనం రామనారాయణ రెడ్డి వియ్యంకుడు మన్నెమాల సాయి మోహన్ రెడ్డి జోష్యం చెప్పారు. మండలంలోని పిడూరు గ్రామంలో గురువారం ఉదయంసాయి మోహన్ రెడ్డి సతీమణితో కలిసి పలువురు మహిళలు వైకాపా సర్వేపల్లి అభ్యర్థి రాష్ట్ర వ్యవసాయ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని గెలిపించాలని ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికి వెళ్లి మహిళలు ఓటర్లను అభ్యర్థించారు. ఈసారి ఎన్నికల్లో సాయం మోహన్ రెడ్డి కాకానికి ప్రచారం చేయడం విశేషం.పిడూరులో గురువారం కోలాహలంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి వర్ధంతికి ఘన నివాళులు

విశాలాంధ్ర -రాపూరు : ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి దివంగత నేత,వెంకటగిరి నియేజకవర్గ వైసిపి ఎంఎల్ఏ అభ్యర్థి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి తండ్రి డాక్టర్ నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా రాపూరులోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో డాక్టర్ నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు ఎఎంసి మాజీ చెర్మన్ పాపకన్ను మధుసూదన్ రెడ్డి, మండల వైఎస్ఆర్ సిపి అధ్యక్షులు పాప కన్ను దయాకర్ రెడ్డి,జెసిఎస్ ఇంచార్జీ దందోలు నారాయణరెడ్డి,మండల వ్యవసాయ సలహ మండలి చెర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి, మెడా సునీల్ కుమార్ రెడ్డి, బత్తిన పట్టాభి రామిరెడ్డి, గోనుపల్లి సర్పంచ్ నారాయణమ్మ, బండి రత్నాకర్ రెడ్డి, ఏటూరు బ్రదర్స్ మొరళీ రెడ్డి,విజయ శేఖర్ రెడ్డి, పి.జయరామయ్య, కె.ప్రకాష్, ఎస్.రమేష్, ఎస్.ప్రకాష్, జి.పవన్, జి.మనోహర్, పి.రఘురామయ్య. వెణుగోపాల్, అత్మీయులు, అభిమానులు నివాళులర్పించారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర -మనుబోలు: ఈనెల 13 జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సర్వే అప్లికేషన్ చంద్రమోహన్ రెడ్డి గెలిపించాలని టిడిపి బిజెపి బిజెపి జనసేన వెంకన్నపాలెంలో ఇంటింటి ప్రచార నిర్వహించారు.గురువారం వెంకన్నపాలెం ఎస్టి కాలనీలో ఈవీఎం నమూనాతో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు అడపాల శివకుమార్ రెడ్డి, హనుమంత నాయుడు, శేఖర్ నాయుడు లు తిరుపతి ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ కమలం గుర్తుకు, సర్వేపల్లి నియోజకవర్గం టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సహాయం చేసే విపిఆర్ కావాలా...

ఆస్తులను దోచుకునే విజయ్ సాయి రెడ్డి కావాలా

టిడిపి నేతరూప్ కుమార్ యాదవ్ విజ్ఞప్తి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :ఎం.పి.గా రాష్ట్రంలో నెంబర్ 2 అని చెప్పుకునే సాయి రెడ్డి సొంత గ్రామానికి తాగు నీరు కూడా ఇవ్వలేదు.సాయి రెడ్డి సొంత ఊరు తాళ్లపూడిలో తాగునీటిని తనట్రస్ట్ ద్వారావేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇస్తున్నారు.సొంత గ్రామానికి నీరు ఇవ్వలేని సాయి రెడ్డి నీవా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని విమర్శించేది అని నెల్లూరు కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తెలుగుదేశం నాయకులు కుమార్ యాదవ్ నెల్లూరు నగరంలోని ఆయన కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ కేంద్రం వద్ద విజయ సాయి రెడ్డి హడావిడి చేశారు. అక్కడ వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి హడావిడి చేస్తున్నారనిఆరోపణలుచేశారు.వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి.ఇండిపెండెంట్ అభ్యర్థిరవి కుమార్ రెడ్డికి చీఫ్ ఎలక్షన్ ఏజెంట్ ఈవిషయం కూడా తెలియకుండా విజయ సాయి రెడ్డి మాట్లాడారు. నెల్లూరు సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్‌పై కూడా ఆరోపణలు చేశారు. నన్ను రౌడీ షీటర్ అన్నారు.నాపై ఎలాంటి కేసులు లేవు ఈ రౌడీ షీటరే..కడప లోక్ సభ ఉప ఎన్నికల్లోకమలాపురంనియోజకవర్గానికి ఇంచార్జ్ గావ్యవహరించానా శక్తీ సామర్థ్యాలుచూసేఎర్రగొండపాలెం,కొండెపినియోజకవర్గాలకుపరిశీలకులుగానియవిఎంచారు.నాపైనఏకేసూ లేదు. ఎన్నికలు రావడంతో ముస్లిం ల పై ప్రేమ ఒలకబోస్తున్నారు.ఆర్ ఎస్ఎస్. అధినేత మోహన్ భగ వత్‌ను సాయిరెడ్డి కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. వై సి.పి. పార్లమెంటరీ పార్టీ నేతగా ముస్లిం పెద్దలను మాత్రం కలవలేదు విశాఖలో సాయి రెడ్డి భూ కబ్జాలు చేశారు. వేమిరెడ్డి నెల్లూరు లో కులాలుమతాలకు అతీతంగా సేవ చేస్తున్నారు. పదిమందికి సహాయం చేసే వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కావాలా 10 మంది ఆస్తుల భూకబ్జాలు చేసే విజయ్ సాయి రెడ్డి కావాలో నెల్లూరు ప్రజలు నిర్ణయించుకోవాలని కోరారు.

వేమిరెడ్డి,కావ్యకృష్ణారెడ్డి రోడ్ షోకు పోటెత్తిన ప్రజాభిమానం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :అల్లూరు జన ప్రభంజనంగా మారింది. ఎటు వైపు చూసినా ప్రజాభిమానం. నెల్లూరు పార్లమెంట్ ఎన్‌డీఏ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యే అభ్యర్థికావ్య కృష్ణారెడ్డి రోడ్ షోలో నాయకులు, కార్యకర్తలు, అభిమానాలు, ప్రజలు పోటెత్తారు. రోడ్ షో సూపర్ హిట్ అయింది. అల్లూరుకు చేరుకున్నవి.పి.ఆర్ , కావ్య కృష్ణారెడ్డి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రకి, ఇతర ముఖ్య నాయకులుకు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ అల్లూరులో ప్రజల అభిమానం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. తనది సొంత ఊరు ఇందుపూరు అయినా.. అల్లూరుతో అనుబంధం ఎక్కువ అని గుర్తు చేశారు. ఈ నియోజకవర్గంలో గత 5 ఏళ్లుగా ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి, సుకుమార్‌రెడ్డి ఈ ప్రాంతాలను దోచుకోవడానికే కంకణం కట్టుకున్నారని చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో అల్లూరు ప్రాంతం పూర్తిగా వివక్షకు గురైందన్నారు. రాజుపాలెం నుంచి ఇస్కపల్లి వరకు ఉన్న 18 కిలోమీటర్ల రోడ్డు దారుణంగా ఉందని, దాని గురించి పట్టించుకున్నవారు లేరన్నారు. కూటమి ప్రభుత్వం వస్తే వెంటనే ఈ రహదారిని బాగు చేయించి ప్రజల కష్టాలు తీరుస్తామన్నారు. అల్లూరు పట్టణంలో తాగునీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దాన్ని కూడా పరిష్కరించి ప్రతి ఇంటికి కుళాయి ద్వారా నీటిసరఫరా చేయిస్తామని చెప్పారు.యువతకు ఉద్యోగాలు రావాలన్నా, కావలి నియోజకవర్గం బాగు పడాలన్నా సీఎంగా చంద్రబాబు నాయుడుని ఎన్నుకోవాలన్నారు. కావ్య కృష్ణారెడ్డిని ఎమ్మెల్యేగా, తనను ఎంపీగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

వడ్లపూడిలో కాకాని పూజిత ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-మనుబోలు:వడ్లపూడిలో గురువారం కాకాని పూజిత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీ ఉన్నం లక్ష్మీనారాయణ రెడ్డి ఈగ సురేష్, సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. పూజిత ఇంటింటి తిరిగి వైకాపా అభ్యర్థి సర్వేపల్లి నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శేఖర్ రెడ్డి, రాఘవరెడ్డి , పెద్ద ఎత్తున వైకాపా నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు ఉన్నారు.

అంతుచిక్కని ఓటర్ నాడీ..గెలుపు తమదే అంటున్న ఇరు పార్టీలు

అభ్యర్థులను మభ్యపెడుతున్న నాయకులు

విశాలాంధ్ర - ఉలవపాడు : సార్వత్రిక ఎన్నికల పోలింగ్ తేదీ మరికొన్ని రోజుల కు చేరుకొని కొన్ని గంటల లో ప్రచారం ముగుస్తున్నప్పటికి ఓటరు నాడి అంతు చిక్కడం లేదు ఏ అభ్యర్థి మండలం లోకి వచ్చినా భారీగా జన సమీకరణ చేస్తున్నారు. ప్రచారంలో ఆ పార్టీ కి చెందిన కొద్దిమంది నాయకులు వారి వెంట ప్రచారం కోసం డబ్బులు ఇచ్చి తెచ్చుకునే వారు ఉంటున్నారు.ఇరు పార్టీలకు వారే తిరగడం గమనార్హం. అయితే నాయకుల అవతారం ఎత్తిన సీజనల్ పొలిటీషియన్స్ మాత్రం బిజీ బిజీగా తిరుగుతూ ఓటర్లు తమ మాటకు కట్టుబడి వేస్తారు అని అభ్యర్థుల దగ్గర నిరూపించుకునే పనిలో పడ్డారు అవకాశం దొరికినప్పుడల్లా మీకు అంత మెజారిటీ వస్తది ఇంత మెజారిటీ వస్తది అంటూ గాలి లెక్కలు చెప్తూ అభ్యర్థులను మభ్యపెడుతూ తమ ఖర్చుల కు యువకుల మద్యం కోసం అంటూ అభ్యర్థుల నుండి డబ్బు గుంజుతున్నారు.కానీ ఓటరు మాత్రం స్తబ్దంగా ఎటూ కదల కుండా ఇరు పార్టీల హామీలు వింటున్నారు.ఎవరు తమ ఇంటికి వచ్చినా చక్కగా స్వాగతిస్తున్నారు. అప్పుడు నాయకులు చేసే హడావుడి చూసి నవ్వుకుంటూ తమ ఓటు ను ఎవ్వరికీ వేస్తారో మాత్రం బయట పడటం లేదు .ఎవ్వరు అడిగినా మీకే అంటూ గట్టిగా చెబుతున్నారు.అయితే ఓటరు మాత్రం ఏ నాయకులను నమ్మే స్థితి లో లేరు ప్రతి ఒక్కరు ఎంతోకొంత అవగాహన కలిగి ఉండటం అధికారులు అవగాహన కలిపించడంతో కనీసం ఓటరు స్లిప్‌లు కూడా రాజకీయ నాయకుల నుండి తీసుకోవడానికి ఇష్టం చూపించడం లేదు.కొందరు అత్యుత్సాహం కలిగిన చోటా నాయకులు ఓటరు స్లిప్ లు తీసుకుని వెళితే మీకేమీ సంబంధం అధికారులు ఏమి చేస్తున్నారు అని పలువురు నిలదీసిన సందర్భాలు లేకపోలేదు .ఇప్పటి పరిస్థితులు చూస్తుంటే ఓటరు తీర్పు ఎటు ఉండబోతున్నాయనే ఆశక్తి అటు రాజకీయ నాయకులలో అభ్యర్థులలో నెలకొంది.

టిడిపి ఇంటింటా ముమ్మర ప్రచారం

విశాలాంధ్ర-ముత్తుకూరు : సర్వేపల్లి టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని గెలిపించాలని మండలంలోని బ్రహ్మ దేవం పంచాయితీలో స్థానిక నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బ్రహ్మదేవుం పంచాయతీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో సోమిరెడ్డిని గెలిపించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆలూరు విష్ణువర్ధన్ రావు, అంకయ్య, అలుముత్తు, పల్లాల కిష్టయ్య, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

సర్వేపల్లిలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి: సోమిరెడ్డి

విశాలాంధ్ర-ముత్తుకూరు : టిడిపి అధికారంలోకి రాగానే సర్వేపల్లి నియోజకవర్గంలోని తోటపల్లి గూడూరు, ముత్తుకూరు, వెంకటాచలం మండలాల్లో పరిశ్రమల ఏర్పాటు చేయించి స్థానికులకు ఉపాధ్యాయ అవకాశాలు కల్పిస్తామని టిడిపి సర్వేపల్లి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని దొరువుల పాలెం పంచాయతీలోని మిట్టపాలెం గ్రామంలో కుమార్తె సింధుతో కలిసి ఆయన ఎన్నికల ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో భూములు ఇప్పటికే సేకరించిన పరిశ్రమల యాజమాన్యాలు వాటిలో పరిశ్రమలను ఏర్పాటు చేయలేదన్నారు. అలాగే కౌ పార్టీ అధికారంలో ఎక్కువ వస్తే ఆ భూముల్లోనే కాకుండా ఇతర ప్రాంతాల్లో కూడా పరిశ్రమల ఏర్పాటు చేయిస్తామని, అందువల్ల స్థానికులకు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు ప్రస్తామన్నారు. అదానీ కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం కాకాని గోవర్ధన్ రెడ్డి టోల్గేట్ కారణంగా కంటైనర్ టెర్మినల్ ను చెన్నైకి తరలించేసిందని, అందువల్ల ఉపాధి అవకాశాలు స్థానికులు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పో ర్టులో బొగ్గు విపరీతంగా డంప్ చేయడం వల్ల కాలుష్యం బారిన పడేలా చేస్తుందన్నారు. అందువల్ల కలుషిత ఆహారాన్ని ప్రజలు తినాల్సిన దుస్థితి నెలకొందన్నారు. తాము అధికారులకు వచ్చాక కాలుష్యం నివారణ కొరకు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, మల్లికార్జున యాదవ్, దువ్వూరు రవికుమార్ రెడ్డి, పత్రి రత్నయ్య యాదవ్, మురళి ధర్ రెడ్డి, ఇ సనాక రామచంద్ర రెడ్డి, అక్కయ్య, ఏడుకొండలు, షేక్ షఫీ ఉల్లా, బిజెపి నేతలు కాకుటూరు రవీందర్ రెడ్డి, సంపత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.